4వ పాఠం ఏప్రిల్ 18-24

# బైబిలు అనబడే దేవుని వాక్యముతో సమయము గడుపుట

సబ్బాతు మధ్యాహ్నము ఏప్రిల్ 18

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : విలాప వాక్యములు 3:22, 23; 2తిమోతి 3:15-17; యోహాను 17:17; కీర్తన 119:11; 1కొరింథి 2:14.**

**కంఠతవచనం: "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి ప్రాణాత్మగల కీళ్ళను మూలుగను విభజించునంతవట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" (హెబ్రీ 4:12).**

మీకు సొంతముగా ఎన్ని బైబిలు ప్రతులున్నవి? ఒకటి లేక ఇంకా ఎక్కువ ఉండి యుండవచ్చును అవునా? చరిత్రంతటిలో చూచిన యెడల చాలామంది విశ్వాసులు రహస్యముగా బైబిలు ప్రతులను తయారు చేసుకొనేవారు. ఎవరైనా బైబిలును కలిగియున్న యెడల అది చట్ట విరుద్ధమైన చర్యగా కొన్ని ప్రభుత్వములు నిషేధించినవి. ఏ భాషలో చూచినా ప్రపంచమంతటిలో ఎక్కువగా ముద్రింపబడిన గ్రంథము బైబిలు. గ్రంథములన్నింటిలో బైబిలు అతి పురాతన గ్రంథము. బైబిలును నాశనము చేయాలని కోరిన వారి బారి నుండి దానిని కాపాడుటకు అనేకులు వారి ప్రాణాలను కోల్పోయారు.

నీ జీవితములో బైబిలు ఎంత ప్రాముఖ్యమైనది? నీవు చదువుచున్నావా లేక అది నీ పడక ప్రక్కన లేక పుస్తకాల బీరువాలో ధూళితో కప్పబడి యుందా? నీకు విస్తారమైన పని ఉండుటచేత చదవలేకపోవుచున్నావా? వేరే పనులలో అలసిపోవుటచే బైబిలు చదువలేకపోవుచున్నావా?

దేవుని వాక్యమైన బైబిలు సజీవమైనది. శక్తివంతమైనది. దేవుడు తన మాటలైన బైబిలు నీ హృదయముతో మాట్లాడాలని కోరుచున్నాడు. బైబిలును నీవు చదివినచో అది నిన్ను ప్రోత్సహించగలదు. నీలో మార్పును తీసుకురాగలదు. నిన్ను నడిపించగలదు. నీకు నిరీక్షణ అనుగ్రహించగలదు.

బైబిలు గ్రంథము అనగా ఏవో సేకరించబడిన పురాతన కథల సంపుటి కాదు. అదొక సుందరమైన దేవుని ప్రేమకు సంబంధించిన అత్యుత్తమైన వివరణ. దేవుడు మన హృదయములకు సామీప్యముగా రావాలని కోరుచున్నట్లు తెలియపరచుచున్నది. నీవు దేవుని బాంధవ్యములో ఎదగాలని కోరుచున్నావా? అయితే అనుదినము దేవునికి ప్రార్థన చేయుచు బైబిలు చదువుచూ, బైబిలులోని బోధనములను అనుసరించుచు దేవునితో సమయము గడుపుట వలన నీకు మేలు జరుగును.

– ఏప్రిల్ 25, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఏప్రిల్ 19

## బహుశక్తివంతమైన ఆయుధము (విలాపవాక్యములు 3:22,23)

బైబిలు ఎందుకంత ప్రాధాన్యత చెందినదో అన్వేషించుదాము. ఏవిధముగా బైబిలు అధ్యయన నైపుణ్యతను అభివృద్ధి చేసుకొనగలమో కూడా నేర్చుకుందాం. ఆ నైపుణ్యతను నేర్చుకొనుటకు ముందుగా ప్రధానమైన బైబిలు సత్యమును గూర్చి తెలిసికొనవలెను. దేవుని వాక్యమైన బైబిలుతో సమయమును వెచ్చించకుండా ఆటంకపరచుటకు సాతాను తన శక్తిమేరకు ఎన్ని ప్రయత్నాలు చేయగలడో వాటన్నిటిని మన మీద ప్రయోగిస్తాడు. అనేక మార్గాల ద్వారా బైబిలును చదవాలని ఆశపడే జనులను దాని నుండి దూరము చేస్తాడు. మనము విస్తారమైన పని మీదను, ఇతర విషయాల మీదను దృష్టిని నిలిపి బైబిలుకు దూరముగా ఉండే విధముగా సాతానుడు పనిచేయును.అందుచే బైబిలును అధ్యయనము చేయాలనే సమయమునకు తీవ్రముగా అలసిపోయామనే భావము పట్టి పీడిస్తుంది. బైబిలును క్రమముగా పఠించాలనే నియమాన్ని అశ్రద్ధ చేస్తాము. ఎప్పుడైతే చదువుట మానేస్తామో అప్పుడు సాతానుడు మనస్సులో దేవుని గూర్చి అనుమానాలు సృష్టిస్తాడు.

ఈ విధముగా హెచ్చరింపబడితిమి. "బైబిలు సత్యమును ప్రజలు నేర్చుకొనకుండా అడ్డుకొనుటకు సాతానుడు అన్ని ప్రయత్నాలు చేయును. సాతాను యొక్క అబద్ధములను, మోసములను గూర్చి బైబిలు తేటగా చూపించుచున్నది" – ఎలెన్ జి వైట్, మహా సంఘర్షణ, పుట 593. బైబిలు చాలా శక్తివంతమైనదని సాతానుకు తెలుసు. శక్తివంతమైన దేవుని వాక్యము సాతానుని శక్తిహీనునిగా చేయును. సాతానుకు వ్యతిరేకముగా ప్రార్థన బైబిలు అధ్యయనము చేయును. సాతానుకు వ్యతిరేకముగా ప్రార్థన బైబిలు అధ్యయనము అనే శక్తివంతమైన ఆయుధములను ఉపయోగించగలమని అతనికి తెలుసు. (ఎఫెసి 6:17,18; హెబ్రీ 4:12) అందుచేత మనము ప్రార్థించకుండా, బైబిలు చదవకుండా నిలువరించుటకు అన్ని ప్రయత్నాలు సాతాను చేస్తాడు. దేవుని వాక్యాలు శక్తిగలవని సాతానుకు తెలుసు. దేవుడు తన నోటి మాట చేత భూమ్యాకాశములను సృజించెను (కీర్తన 33:6) దేవుడు తన మాటచేత మృతులైన వారిని జీవములోనికి తీసుకు రాగలడు. (యోహాను 11:41-44) పాపమునకు వ్యతిరేకముగా మనము చేసే పోరాటమునకు అవసరమైన శక్తిని దేవుని మాటలు మనకు అనుగ్రహించును (మత్తయి 4:1-11).

ప్రజలను వారి బైబిళ్ళ నుండి దూరము చేయాలని సాతానుడు ప్రయత్నిస్తూనే ఉంటాడు. బైబిలు చదువునపుడు దేవునితో మనకున్న బాంధవ్యము బలహీనపడిపోతుందని సాతానుకు తెలుసు. ఇతరులతో మనకున్న సంబంధములు కూడా దెబ్బతింటాయి. మన వివాహములో సమస్యలు ఏర్పడతాయి. పిల్లల యెడల కర్కశముగా ప్రవర్తిస్తాము. విస్తారమైన పనిలో నిమగ్నమైపోతాము. జీవితములో మోయలేని భారములతో నిండి తీవ్రమైన ఒత్తిడికి గురవుతాము. మనంతట మనము ఎన్నిక చేసుకొనిన పని భారములనుండి తప్పించుకొనలేమనే స్థితికి చేరుకుంటాము. జీవితములలో యదార్థముగా ఏమి సంభవిస్తుందో అర్ధము చేసుకొనుటకు తరచుగా మన సమయమును కేటాయించని స్థితిలో ఉంటాము.

మన హృదయాలలో దేవునికి సమీపముగానే జీవిస్తున్నామనే భ్రమలో ఉంటాము. అయితే దీర్ఘకాలము బైబిలు తెరవకుండా కాలము వృధాపరిస్తే అనుదినము బలహీనులుగా మారే అవకాశములు ఎక్కువ ఉన్నవి.

**అయితే విలాపవాక్యాలు 3:22,23 ఎల్లపుడు దేవుని మీద ఆధారపడి యుండమని బోధిస్తుంది. దేవునితో నీవు పోల్చి చూచినచో ఎంతవరకు నీవు నమ్మదగిన వాడవు?**

పాపము చేయకముందు లూసిఫరు కెరూబువలె ఉండెను (యెహె 28:14-17) లూసిఫరు దేవుని మాట వినెను. అది ఎంత శక్తిగలదో అతడు చూచి ఇపుడు దేవుని మాటలను ద్వేషిస్తున్నాడు. దేవుని వాక్యము చదవకుండా వాటి ప్రకారము జీవించని యెడల మన హృదయము మారిపోయినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

## సోమవారం ఏప్రిల్ 20

## బైబిలు : దేవుని యొక్క శక్తివంతమైన మాట (2తిమోతి 3:15-17)

**2తిమోతి 3:15-17 చదువుడి. చూచి వ్రాయుడి. బైబిలును గూర్చి అది ఏమి చేయగలదని ఈ వాక్యములు మనకు బోధించుచున్నవి?**

..........................................................................................................

మన సొంత భావములను నిరూపించుకొనుటకు వీలుగా బైబిలును ఉపయోగించే విషయములో బహు జాగ్రత్త వహించాలి. మన భావములు ఎల్లపుడు దేవుని యొక్క భావములు వంటివిగా ఉండవు. దేవునిని మన స్వాధీనములో ఉంచుకొనుటకు ఆయన ఏమీ ఒక కీలు బొమ్మకాదు. మనము ఏమి కోరితే దానిని ఆయన నెరవేర్చవలెను అని మనము ఎదురుచూడకూడదు. దేవుని మార్గములు తలంపులు పరిశుద్ధమైనవి అవి మనకు అర్ధము కానంతగా ఉన్నవి (యెషయా 55:9). అందుచేత దేవుని వాక్యమును మనకు అనుకూలమైన రీతిగా మన స్వాధీనంలో ఉంచుకొనుటకు ప్రయత్నించకూడదు. మనకు ఇప్పటికే తెలిసిన వాక్య భాగములను మాత్రమే బైబిలులో ఎంచుకొని వాటిని మాత్రమే అధ్యయనము చేసి విడిచి పెట్టకూడదు. అర్ధము చేసుకొనుటకు సులువుగా ఉన్న వాక్యాలను చదువుట కాదు గాని కష్టమైన వాక్యాలను ఎక్కువగా ధ్యానించవలెను.

దేవుడు మనతో మాట్లాడాలని కోరినచో బైబిలంతటిని అనగా ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు బహు శ్రద్ధగా అధ్యయనము చేయాలి. దేవుని వాక్యాలలో నుండి మనకు ఎప్పుడేమి అవసరమో ఆయనకు తెలుసు అనియు ఆయనే మనలను నడిపించునని మనము దృఢముగా నమ్మవలెను.

యేసు ఈ విధంగా చెప్పాడు. "నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే" (మత్తయి 22:37). మన మనస్సులకు బైబిలు సత్యములకు సంబంధించిన చదువును నేర్పించాలని దేవుడు మనలను కోరుచున్నాడు. దేవుడు మనుష్యులతో సంభాషించిన అనేక బైబిలు వృత్తాంతములను అధ్యయనము చేయవచ్చును. హనోకు, అబ్రహాము, యోబునకు దేవుడేమి చెప్పాడో మనము చదువవచ్చును. అదేవిధముగా జనులతో యేసు ఏమి మాట్లాడెనో ఆ విషయాలను కూడా

మనము చదువవచ్చును. మానవులకు ఎదురయ్యే ప్రశ్నలకు జవాబులివ్వడానికి దేవుడు సంసిద్ధముగా ఉన్నాడని గ్రహించుటకు ఆయన మనుష్యులతో చేసిన సంభాషణలే నిదర్శనముగా ఉన్నవి. మనకు కలిగే ఆలోచన విషయమై ఆయన జాగ్రత్త తీసుకుంటాడు. దేవుడు మనలను ఏవిధంగా రక్షించబోవుచున్నాడో అనే ఆయన ప్రణాళికలను అర్ధము చేసుకొనుటకు ప్రతి భావమును బోధనమును బైబిలు సత్యముతో పోల్చి గ్రహించమని ఆయన మనలను ఆహ్వానించుచున్నాడు.

మన భావాలు, తలంపులు పరిపూర్ణమైనవి కావు. మనము పొరపాట్లు చేయవచ్చును. దేవుని ప్రమేయము లేకుండా కొన్ని కార్యాలు చేయుటకు ఉపక్రమించవచ్చును. అయితే ఆవిధంగా చేసినపుడు ప్రమాదములో చిక్కుకుంటాము. దేవుని కన్నా మన ఆలోచనలు మన స్వార్ధము ఎక్కువ ప్రాముఖ్యమైనవిగా పరిగణిస్తున్నాము. జనులు బైబిలు చదువునపుడు సరియైన విశ్వాస సంబంధమైన దృక్పథముతో చదువుటకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సమస్తము తెలుసు లేక దానిలో నేర్చుకొనుటకు నాకు క్రొత్త విషయాలేమి లేవనే ఆలోచనలకు చోటివ్వకుండా జాగ్రత్త పడాలి. మనకెట్టి సహాయము అవసరములేదు అనే ఆలోచన ఉంటే తప్పులు చేసే ప్రమాదముంది. ఆ స్థితిలో దేవునితో ఉన్న బాంధవ్యము మరచిపోతాము. అట్టి జీవిత విధానము దేవుని నుండి వేరు చేస్తుంది.

## మంగళవారం ఏప్రిల్ 21

## మనము దేని నడుగుదుమో దానిని పొందుదుము (యోహాను 17:17)

1960 కాలంలో కొంతమంది బైబిలు తత్వవేత్తలు “మతము” అనే పాఠ్యాంశమునుండి దేవుని తొలగించాలని ప్రయత్నించారు. 2017లో టైమ్ ప్రతికలో “సత్యము మరణించినదా? అనే కథ ప్రచురించబడెను. నేడు అనేక మంది ప్రజలు అటువంటి ఆలోచనలోనే ఉన్నారు. అయితే యేసు ఈవిధంగా చెప్పెను. “యేసు నేనే మార్గమును సత్యమును జీవమును. నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు” (యోహాను 14:6) యేసు సత్యమైయున్నాడని బైబిలు చెప్పుచున్నది.

**ఈ క్రింద సూచించబడిన 3 వాక్య భాగాలను నెమ్మదిగా చదవండి. అటు తరువాత మరొకసారి చదవండి. ఏ వర్తమానమును ఆ వాక్యాలు బోధించుచున్నవి?**

యోహాను 17:17 ......................................................................

సామెతలు 30:5,6 ..................................................................

కీర్తన 12:6 ..........................................................................

మూలమైన సత్యము (యేసు) మార్పు చెందనది అని బైబిలు బోధిస్తుంది. (హెబ్రీ 13:8) అదే సమయములో బైబిలు చదువుచుండగ దేవుని గూర్చి సత్యమును గూర్చి అవగాహన వృద్ధి చెందును. ఈవిధముగా వాగ్దానము చేయబడెను. మనకు ఇంతవరకు తెలియని బైబిలు సత్యమును ఇంకా ఎక్కువగా క్రొత్తగా కనుగొనుట ద్వారా తెలుసుకొనవచ్చును. అయితే మన పూర్ణ హృదయాలతో దానికొరకు వెదకవలెను” –ఎలెన్ జి వైట్, “సత్యము”ను గూర్చి మాట్లాడేటప్పుడు ఆమె ఎల్లపుడు “బైబిలు సత్యమును” దృష్టిలో పెట్టుకొనే మాట్లాడేవారు.

ఎక్కువ సత్యము కొరకు బైబిలులో వెదకవలసి యున్నది. బైబిలు తనలో తాను విబేధించదు. నూతన బైబిలు సత్యము ఎల్లపుడు పురాతన బైబిలు సత్యముతో అంగీకరించును. దానిమీదే నిర్మింపబడును.

**1థెస్సలోని 2:13; కీర్తన 33:4,5; ఎఫెసి 1:13 చదువుడి. ఈ వాక్యములలో ఉన్న వర్తమానము ఏమిటి?**

చివరిగా "సత్యము" అని మనము అర్ధము చేసుకున్నది, మరియు మనము అంగీకరించినదంతటికి బైబిలు మాత్రమే ఆధారమైయుండవలెను. మనలో కలిగే ప్రతి భావము మరియు తలంపులను బైబిలుతో పోల్చి చూడవలెను. ఒక భావము లేక తలంపు బైబిలుతో ఏకీభవించిన యెడల అప్పుడు మనము దానిని సత్యముగా అంగీకరించవలెను.

కొందరు మనుష్యులు అసలు "సత్యము" అనునది లేదు అని అంటారు. ఈ భావములో ఉన్న పొరపాటు ఏమిటి? సత్యము అనునది అసలు లేనే లేదు అని వారొక ప్రక్క చెప్పుచున్నపుడు వారు చెప్పేది సత్యమేలాగు అవుతుంది? అయితే మనమే ఒకసారి వారి అభిప్రాయమును అంగీకరించి సత్యము అనునది లేదని ఒప్పుకుందాము. మనము ఆవిధముగా అంగీకరించినట్లయితే ఇంత వరకు వారు చెప్పిన అన్ని విషయాలతో మనము నిజముగానే భిన్నాభిప్రాయము కలిగి యున్నామని తెలియజేసినట్లవుతుంది కదా?

**బుధవారం** **ఏప్రిల్ 22**

## బైబిలు తనను గూర్చి తాను ఏమి చెప్పచున్నది (కీర్తన 119:11)

బైబిలు యొద్దకు సలహా కొరకు నీవు వెళ్ళిన యెడల లేక గొప్ప తీర్మానములు తీసుకొనకముందు సహాయము కొరకు బైబిలు యొద్దకు వెళ్ళిన లేక బాంధవ్యములకు సంబంధించిన సమస్యలతో వెళ్ళిన లేక ఇతర సమస్యలతో బైబిలు చెంతకు వెళ్ళినట్లయితే ఏమి జరుగును? మీ గృహములో గాని లేక మీ క్రైస్తవ సంఘములో గాని కలిగే మార్పులను నీవేమనుకొందువు?

బైబిలులోని మాటలు చాలా ముఖ్యమైనవని బైబిలు గ్రంథకర్తలకు తెలుసు. బైబిలు నీ జీవితమును మార్చి వేయునంతగా మరి ఇతర ఏ గ్రంథము నీ జీవితమును మార్చలేదు. మన బైబిలు పుటలను దేవుని యొక్క మాటలతో నింపబడాలని అనుకొనుట మాత్రమే కాకుండా దేవుని వాక్యము ఇంకా ఎంతో ఎక్కువ చేయాలని కోరుచున్నాము. మన హృదయములు దేవుని మాటలతో నింపబడాలని కోరుచున్నాము. అందుచేత అడుగవలసిన ప్రశ్న ఏమిటంటే "మన హృదయములలో దేవుని మాటలను ఏవిధంగా భద్రపరచుకొనగలము?

**కీర్తన 119:11 దావీదు ఇచ్చిన సలహా చదువుడి. దావీదు ఇచ్చిన సలహా ఏమిటి? నీవు దానిని ఎట్లు అనుసరించగలవు? (హెబ్రీ 4:12 కూడా చదువుడి)**

బైబిలు తనను గూర్చి తానే చేసుకొనిన వాగ్దానములలో ఒకటి హెబ్రీ 4:12లో ఉన్నది. బైబిలు రెండంచులు గల ఖడ్గము వంటిది. ఇది చాలా శక్తివంతమైనది. అదే రీతిగా బైబిలు కూడా శక్తివంతమైనది. మనలను మంచి ప్రజలుగా తీర్చిదిద్దుటకు సహాయపడును. తన మాటలు జీవము కలిగినవని బైబిలు మనకు వివరిస్తుంది. ఇటువంటి బోధ ఏవిధంగా

సాధ్యమవుతుందని మీరు ఆశ్చరపడవచ్చును. యేసు ఈవిధముగా చెప్పెను. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి (యోహాను 6:63) నీ హృదయము పగిలినదా? నీ జీవితము చిందరవందరమైనదా? యేసు నిన్ను స్వస్థపరచును. మేలు కలుగునిమిత్తమై నీ జీవమును యేసు మార్చి వేయగలడు. నీకు నిరీక్షణను కలుగజేయును. దేవుడు నీకేమి చేయాలని కోరుచున్నాడో అవి సంభవించునట్లు దేవుని వాక్యము నీకు సహాయము చేయునని పాతనిబంధన గ్రంథము చెప్పుచున్నది. కొన్ని విషయాలు సంభవించునట్లు దేవుని మాటలు సహాయ పడగలవు. (యెషయా 55:11) తన జీవితమును దేవుని మాటలు ఏ విధంగా మార్చినవో దావీదు గుర్తు చేసుకుంటున్నాడు. దావీదు ఈ విధంగా వ్రాసెను "నీ వాక్యము నన్ను బ్రదికించియున్నది. నా బాధలలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది" (కీర్తన 119:50).

నీ జీవితములో ఏదో ఒక సమయాన్న నీవు చాలా ఆకలి గొనియుండవచ్చు నీవు ఆకలిగా ఉన్నపుడు తిన్న ఆహారము ఆశ్చర్యమైన రుచిని కలిగియుంటుంది. అదే రీతిగా బైబిలు మన ఆత్మలకు ఆహారముగా ఉన్నది.

నీ ఆత్మ ఖాళీగా ఉన్నదా? సజీవమైన దేవుని వాక్యమైన బైబిలును తెరచి చూడుము. యిర్మీయా 15:16; 1పేతురు 2:2; మత్తయి 4:4 చదువుడి. దేవుని మాటలు మన మనస్సులకు హృదయాలకు మధురమైన రుచి కల్గించును. దేవుని వాగ్దానాలు తృప్తిపరచి మనలను సజీవుల జాబితాలో చేర్చును.

**నీ జీవితములో ఇప్పుడున్న ఏ సమస్య తొలగించుటకు బైబిలు నీకు సహాయపడగలదు? బైబిలు ఏమి చేయమన్నదో దానిని చేయుటకు స్వార్ధపూరితమైన భావాలు మిమ్మల్ని ఆపి వేయకుండా మీరెందుకు మేల్కొనాలి?**

## గురువారం ఏప్రిల్ 23

## తెరచిన మనస్సులతోను హృదయములతోను దేవుని యొద్దకు వచ్చుట (1కొరింథి 2:14)

బైబిలు నుండి నీవు నేర్చుకోవాలనుకొనుచున్నావా(యోబు 22: 22) దేవునితో మాట్లాడాలనుకుంటే నీకు తెరచిన మనస్సు వుండి తీరాలి ఈ భావమును బైబిలు నుండి వివరించుటకు 1 కొరింధి 2.14 ఎట్లు సహాయపడును?

మనము వివేకము గల వారమై యుండాలని దేవుడు కోరుచున్నాడు. ఆధ్యాత్మిక సంబంధమైన అవగాహన ఉండాలని దేవుడు కోరుచున్నాడు. అందుచేత మనము దేవుడు యొద్దకు వచ్చేటప్పుడు మనస్సులను తెరచియుంచాలి. అంతట దేవుడు బైబిలు ఏమి చెప్పు చెప్పుచున్నదో అనే విషయాలను బోధిస్తాడు, నేర్చుకొనుటకు మనము సమ్మతించనిచో బైబిలు చదివే మంచి అనుభవమును కోల్పోతాము. బైబిలు అనునది అవివేకముతో కూడినదని ఆలోచిస్తే దాని పుటలలో ఉన్న సత్యము వైపు చూడనే చూడము.

**మనకు బోధించుటకు బైబిలులో ఏదో ఆశ్చర్యకరమైన విషయమున్నదని ముందుగా నమ్మాలి. నేర్చుకొనుటకు ఆసక్తి కరమైన మనస్సుతో బైబిలు వద్దకు రావాలి. అపుడు దేవునితో ఉన్న బంధుత్వము బలపడుతుంది. 1థెస్సలోనిక 2:13లో ఈ భావాన్ని పౌలు ఎట్లా వివరించాడు?**

దేవుని వాక్యమైన బైబిలును నమ్మినచో అది మనలో పనిచేయును. మీరు మీ బైబిలు తెరచి, బైబిలు పుటల మీద వ్రాయబడిన మాటలనుండి మీతో ఏదో విషయాన్ని దేవుడు మాట్లాడాలని కోరుచున్నట్లు నీవు ముందుగా నమ్మాలి. అపుడు దేవుడు నిజముగానే నీతో మాట్లాడి నీ జీవితములో ఆయన పనిచేయును. అయితే ఇట్టి విధానము కార్యరూపము దాల్చాలనుకుంటే ఎక్కువ భాగము నీ విశ్వాసము మీద ఆధారపడి యుంటుంది. ఒక శుభవార్త ఏమిటంటే నీ విశ్వాసము బహు స్వల్పమైనచో అది ఎదుగుటకు దేవుడు సహాయము చేయును. (మార్కు 9:24) నీ విశ్వాసము ఆవగింజంత చిన్నదైనా దేవుడు నీ విశ్వాసము బలపడునట్లు సహాయము చేయగలడు. (లూకా 17:6).

దేవునితో మనకున్న బంధుత్వము మన జీవితములను గూర్చి బైబిలు సత్యమును వివరించును. దేవునితో అది ఎట్లా బలపడగలదో బైబిలు తెలియపర్చును. అందుచే నీ హృదయములో ఉన్న గర్వము ఖాళీ చేయాలి. మీ హృదయము పరిశుద్ధాత్మతో నింపబడుటకు అనుమతించాలి. ఆవిధముగా నీవు చేసినపుడు మార్పు చెందినవాడుగా రావడమే కాక, బైబిలును అనుదినము చదువుట ద్వారా మార్పు చెందుదువు. నీలో సంభవించే మార్పులను నీ అనుదిన జీవితములో చూడలేకపోవచ్చును. అందుకు కారణము నీలో సంభవించే మార్పులు, ఎదుగుదల చిన్నచిన్నగా సంభవిస్తుంది, గనుక అది స్పష్టముగా కనిపించకపోవచ్చు. అయితే నీవు పాపమును విడిచిపెట్టుటకు నిరాకరించిన యెడల నీవు చేసే అనుదిన బైబిలు అధ్యయనము వలన ఆశించినంత ఫలితమును పొందలేకపోవచ్చు.

బైబిలు చదివినపుడు పరిశుద్ధాత్మ మన హృదయాలను కదిలించి యేసుకు సమీపముగా చేరుటకు సహాయపడును. యేసు నొద్దకు సమీపముగా రావాలని నీవు నిజముగా కోరుకొనుచున్నావా? అవును అనునది నీ జవాబయితే అందరము నిజముగానే వివేకముగల వారముగా మార్పు చెందుదుము. యేసుక్రీస్తును నమ్ముచున్నావు గనుక దేవుడు నిన్ను రక్షిస్తాడని అర్థము చేసుకుంటావు. (2తిమోతి 3:15).

**నేను బైబిలు తెరచినపుడు నా మనసులో ఏముంది? నా భావాలు నిరూపించుట కొరకు బైబిలు చదువుచున్నానా? లేక దేవుడేమి చెప్పాలని కోరుచున్నాడో వినుటకు సిద్దపడి వచ్చుచున్నానా? ఈ ప్రశ్నలకు జవాబు ఎందువలన ముఖ్యము?**

**శుక్రవారం** **ఏప్రిల్ 24**

## అదనపు అధ్యయనము

గడచిన 24 గంటల వ్యవధిలో నీవు పలికిన మాటలను గురించి ఆలోచించుడి. అవి ప్రేమ దయ మరియు సంతోషమును కలిగించే మాటలుగా ఉన్నవా? లేక అవి కోపము, నీచమైన ప్రేమ, అసహ్యామైనవిగా ఉన్నవా? యేసు ఈ విధముగా చెప్పెను. "సర్ప సంతానమా? మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండి యుండు దానిని బట్టి నోరు మాటలాడునుగదా" (మత్తయి 12:34).

కోపము, నీచమైన మాటలు, తలంపులు, భావముల నుండి వచ్చును. ఇట్టి తలంపులు భావాలు పనికిరాని మాటలవంటివి. మన మనస్సులు పనికిరాని భావాలతో నిండియున్నపుడు, ఇటువంటి పనికిరాని కోపము వ్యక్తపరచుట సంభవిస్తుంది.

మనము విచారముగా ఉన్న స్థితిలో ఉంటే ఆ స్థితిని చూపించే భావములనే ప్రదర్శిస్తాము. (అటు తరువాత మనము చూపించిన ప్రవర్తనకు సిగ్గుపడి బాధపడుతూ ఉంటాము) ఎవరి యెడలైనా హృదయము ప్రేమతో నిండియున్నప్పుడు ఆ వ్యక్తితో మాట్లాడినపుడు మన మాటల్లో ప్రేమ నింపబడుతుంది. అదేవిధముగా దేవుని వాక్యమైన బైబిలు కూడా, మన యెడల దేవునికున్న ప్రేమను గూర్చి మాట్లాడును. ఎప్పుడవసరమైతే అప్పుడు ఈ ప్రేమను గూర్చి మనము చదువుకొనవచ్చును. ఎంత ఆశ్చర్యకరమైన తలంపిది.

బైబిలు మంచి సలహాలతోను, జ్ఞానముతోను నిండియున్నదని అనేకులు నమ్ముతున్నారు. వీరు జీవితాలకు ఎక్కువమంది ఆమోదించిన కొన్ని నమ్మకములు వారికి అనుకూలముగా ఉన్నందున వాటికి సంబంధించిన కొన్ని బైబిలు సలహాలను మాత్రమే పాటిస్తారు. అయితే భావము బైబిలునంతటిని అంగీకరిస్తున్నామని చెప్పుటకు సరిపోదు. బైబిలు అనగా సజీవమైన దేవుని వాక్యమని అర్థము. ఈ వాక్యమే మన జీవము. మన క్రియలను, మాటలను, తలంపులను బైబిలు మాత్రమే అదుపు చేయవలెను. క్రైస్తవులు గనుక బైబిలు దేవుని వాక్యము కాదని నమ్మిన యెడల అట్టివారు బైబిలును తిరస్కరిస్తున్నట్లే. యువకులు అనేకమంది దేవునికి విధేయత చూపకుండా బైబిలును నమ్మ లేకపోతున్నారు. కారణం వారు బైబిలును తిరస్కరించుటయే పెద్ద కారణమై యున్నది. –ఎలెన్ జి వైట్, విద్య, పుట 260.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. నీ విశ్వాసమునకు గల అన్ని కారణములు ఏమిటి? (నీవు ఊహించని వాటికన్నా ఎక్కువ కారణములే ఉండి ఉండవచ్చును. అవునా?)
2. బైబిలు అధ్యయనము మరియు ప్రార్థనతో దేవునితో మన బాంధవ్యము ఆరంభమవుతుందని నీవు ఎట్లు నిర్ధారించుకొనగలవు? అవి లేకుండా నీవు దేవునితో ఒక సంబంధమును కలిగియుండగలవా? వివరించు.
3. దేవునితో అతని లేక ఆమె బాంధవ్యము పెంచుకోవాలని కోరిన యెడల బైబిలులోని ఏ పుస్తకమును చదువుట ద్వారా దానిని ఆరంభించవచ్చునని నీవు చెప్పెదవు?
4. దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలనను నీవెట్లు జీవింతువు? (ద్వితీయో 8:3) ఈ సత్యమును నీవు జీవితములో ఎట్లు చూపించగలవు?
5. హెబ్రీ 11:3; కీర్తన 33:6; మత్తయి 11:4,5; 1థెస్స 4:16; ఎఫెసి 6:17; యాకోబు 1:21 చదువుడి. దేవుని వాక్యమును గూర్చి ఈ వచనములు ఏమి బోధిస్తున్నవి?

❋✶❋